RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 15 । జూన్ । 2026

## బాల్య మిత్రుడి కుటుంబానికి భరోసాగా నిలిచిన మిత్రులు



**జమ్మికుంట:జూన్ 14 (తెలంగాణ వాణి)**
బాల్య మిత్రుడు గుండా సురేందర్ ఇటీవలే కుటుంబాన్ని గుండె పోటుతో వడ దెబ్బకు గురై మృతి చెందాడు.బాల్య మిత్రుడు దూరమైన సురేం దర్ కుటుంబాన్ని ఆదుకునేం దుకు జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాల (1983 -84 ) పదవ తరగతి బ్యాచ్ ఆయనతో కలిసి విద్యాభ్యాసం చేసిన మిత్రులు రూ. 1 లక్ష తమ వంతు చేయూత గా ఆదివారం మిత్రుడి కుటుంబానికి అందజేశారు.మృతి చెందిన మిత్రుడు సురేందర్ కూతురు పేరిట ఫిక్స డ్ డిపాజిట్ చేయడం జరిగింది.కష్టసుఖాల్లో పాలు పంచుకుం టూ మనమంతా స్నేహమేరా జీవితం అనే నానుడికి పూర్తిగా ఐక్యతతో ముందుకు సాగుతామని మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు.లక్ష రూపాయల చెక్కును అందజేసిన వారిలో పాల్గొన్న బాల్య మిత్రుల సేవాసమితి మిత్ర బృందం మంద వెంకట్ రెడ్డి,కనుమల్ల గణపతి,ఆర్.సంపత్ కుమార్, పెంచలయ్య,కొక్కుల రాజేందర్,డి.రాజేందర్, సాంబయ్య,సమ్మయ్య, గుడిమల్ల బలరాం,ఎ.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి ప్రకటించకుంటే ఉద్యమమే!

**పాఠశాలల కుదింపు ఆలోచనలు విరమించుకోవాలి**
**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి**
**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్**






**కొత్తగూడెం, జూన్ 14 (తెలంగాణ వాణి)**
రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పి ఆర్ సి ను వెంటనే ప్రకటించాలని, లేకుంటే ఉద్యమం తప్పదని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ హెచ్చరించారు. ఆదివారంతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా విస్తృత కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి. మురళీమోహన్ అధ్యక్షతన కొత్తగూడెం లోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ నందు జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వం 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలుగా కుదించాలనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, మొదటి దశలోప్రతిగ్రామపంచాయతీలో ఒక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశపెట్టి, తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని కోరారు. నూతన ఆవాసాలు పెరిగినందున పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు తొలగిపోతాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లోపాలు. వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15% బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవ విడత బడ్జెట్ లో కూడా 8.22% దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా ఆఫీస్ బేరర్లు ఎం రాజయ్య , ఎస్ వెంకటేశ్వర్లు, హథీరాం, తావుర్య,రాము, పద్మారాణి, ఆర్.రమేష్ కుమార్ ,గంగాధర్,డి.దాసు, ఎం సత్యనారాయణ షేక్ పాషా ,మంగీలాల్, సత్యశ్రీ ,జానకి,జయాబయి, యశోద, రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం
## ఎండిపోయిన చెట్టును తొలగించాలి

**అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆందోళన**



**తల్లాడ, జూన్ 14 (తెలంగాణ వాణి)**
ఖమ్మం-దేవరపల్లి ప్రధాన రహదారిపై తల్లాడ శివారులో రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా నిలిచి ఉంది. ఈ మార్గంలో ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు, బాటసారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈదురు గాలులు, వర్షాలకు చెట్టు కూలిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. గతంలో రహదారి విస్తరణలో భాగంగా పచ్చని చెట్లను తొలగించిన అధికారులు, ప్రస్తుతం ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్టును మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ చెట్టును తక్షణమే తొలగించి ప్రమాదాన్ని నివారించాలని వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

**విద్యార్థులు ఉన్నత స్థితికి అధిరోహించాలి**
**చేనేతకు నిధుల కోసం కృషి చేస్తాం**
**ప్రతిభా పురస్కారాల ప్రధాన ఉత్సవంలో**
**తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్**
**హ్యాండ్లూమ్ టెక్స్టైల్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్,**
**దూడం వెంకటరమణ**



**కరీంనగర్ జూన్ 14 (తెలంగాణ వాణి)**
పద్మశాలీ లు అన్ని రంగాల్లో రాణించా లని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలంగాణ పద్మశాలి కార్పొరే షన్ చైర్మన్ గూడూరి శ్రీనివా స్,తెలంగాణ హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ అన్నారు.కరీంనగర్ లోని పద్మశాలి కళ్యాణమండ పంలో కరీంనగర్ జిల్లా పోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు,ఉద్యో గులకు పద్మ రత్న పురస్కారా లు ఆదివారం ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహోత్సవ కార్యక్రమానికి పోప అధ్యక్షు డు పోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా,వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను ఉన్నత స్థితికి ఎదగాలని కృషి చేస్తున్నారని, వారి ఆశయాల కోసం విద్యా ర్థులు కష్టపడి విద్యలో రాణిం చాలని అన్నారు.ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులు తల్లి దండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలన్నారు.సోషల్ మీడియా,సినిమాలకు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలన్నారు. విద్యార్థులను ప్రోత్స హించేందుకు ప్రతి ఏటా పోపా ఆధ్వ ర్యంలో ప్రతిభా పుర స్కారాలను అందజేయడం అభినం దనీయ మన్నారు. విద్యా ర్థులలో స్ఫూర్తిని నింపేందుకు ఈ పురస్కా రాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో నే కరీంనగర్ జిల్లా లో పోపా ఆధ్వర్యంలో మొదటగా విద్యార్థులకు ప్రతిభా పుర స్కారాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా పోపా ఆద ర్శంగా నిలిచిందన్నారు. చట్టసభల్లో పద్మశాలీలు రాజకీయంగా ఎదగలేకపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల కష్టానికి ప్రతిభకు గుర్తింపుగా ప్రతిభ పురస్కారాలను పోపా ఆధ్వర్యంలో చేపడుతున్నా రని,అలాగే ఉద్యోగులకు సేవలకు గుర్తింపుగా పద్మ రత్న పురస్కారాలు అందజే యడం సంతోషకరమన్నారు. పద్మశాలీల కార్పొరేషన్ ద్వారా టెక్స్ టైల్ ద్వారా ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చేందుకు తమ వంతుగా కృషి చేస్తామ న్నారు.రాజకీయంగా,సామాజికంగా పద్మశాలీలు వెనుక బడినారని,పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు.పూపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్య నారాయణ పాలకవర్గ సభ్య లు జిల్లాలో ప్రతిభ పురస్కా రాలు నిర్వహిస్తూ విద్యార్థుల ను ప్రోత్సహించడం అభినంద నీయమన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులకు,ఉద్యోగులకు, రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ దంపతులను మెమొంటో శాలువాతో ఘనంగా వారు సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జు న్,ట్రాన్స్కో ఎస్సీ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారిని మార్త సరస్వతి,రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్, పోలీ సుల సంక్షేమ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిడాల సురేం దర్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవ హారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి,పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం,పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు,యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం ,కార్పొరే టర్లు చొప్పరి జయశ్రీ,శాతవా హన యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ హరికాంత్,తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్,పోపా జిల్లా నాయ కులు మంచికట్ల రమేష్,ఆడేపు శ్రీనివాస్, పిస్క లక్ష్మీనారా యణ, ఎలిగేటి శ్రీనివాస్,వేముల లక్ష్మీనారాయణ,మాంచాల మోహన్,గోలి వినోద్ కుమార్,వంగ రవీందర్, వంగర ఆంజనే యులు, దేవులపల్లి రేణుక,వివిధ శాఖల ఉద్యోగులు,పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు పద్మ రత్న పురస్కారాలు**
మీడియా రంగంలో రాణిస్తూ పద్మశాలి కులస్తులకు సమాజానికి విశేషంగా కృషి చేస్తు న్న ఇద్దరి జర్నలిస్టులను కరీంనగర్ జిల్లా పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో తెలంగా ణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ,పోపా అధ్యక్షుడు పోలు సత్యనారా యణ చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్ట్ కొండ లక్ష్మణ్,మార్త ప్రకాష్ లకు పద్మ రత్న పురస్కా రాలను పద్మశాలి కళ్యాణమండ పంలో ఆదివారం అందజే శారు. వీరిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో ప్రదానం చేశారు. వీరి సేవలు అవసరమని వారు కొనియాడారు.

## క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేకుండా అనుమతులు

**బోరు లేకున్నా 8 స్తంభాలతో విద్యుత్ లైన్ ఏర్పాటు చేసిన అధికారులు**
**పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు**
**అధికారుల నిర్లక్ష్యానికి సాక్షిగా ట్రాన్సఫార్మర్**





**తల్లాడ, జూన్ 14 (తెలంగాణ వాణి)**




మండల పరిధిలో అన్నారుగూడెం రెవెన్యూలో గల గోపాలపేట గ్రామంలో సర్వే నెంబర్ పొలంలో 112/ఇ/2 సదరు రైతు బోరు లేనప్పటికీ డమ్మీ బోరును చూపించి అధికారులను మెప్పించి ముడుపులు చెల్లించి విద్యుత్తు లైనను పర్మిషన్ తీసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే తూము రాంబాబు తండ్రి వీరయ్య సర్వేనెంబర్ 112/ఇ/2 భూమిలో బోరు బావి లేనప్పటికీ ఉన్నట్టుగా చూపించి దాని ఆధారంగా విద్యుత్ సర్వీస్ కలెక్షన్ కొరకు ప్రయత్నం చేశారు. అయితే నేనే రాజు నేనే మంత్రి అనే తరహాలో విద్యుత్ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు.కాసులకు కక్కుర్తి పడి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పర్మిషన్లు ఇచ్చేసిన అధికారులు నేడు విషయం బయటకు రావడంతో విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు ఒకరిపై ఒకరు బురద చల్లుకునే కార్యక్రమం చేపట్టారు. ఏది ఏమైనా ఫీల్డ్ కి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయకుండా పర్మిషన్ ఇస్తున్న రెవెన్యూ అధికారులు విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు చేపట్టాలని చుట్టుపక్కల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బిఎల్ఏ-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం విజయవంతం

**ప్రజల్లో సర్‌పై అవగాహన పెంచండి**
**బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి**
**దిశానిర్దేశం: వైద్యుల అంజన్ కుమార్**








**కరీంనగర్:జూన్ 14 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన నగరంలోని సీతా రాంపూర్‌లోని పీఎం కన్వెన్షన్‌లో ఆదివారం కరీంనగర్ కార్పొరేషన్/అసెంబ్లీ నియోజకవర్గ బిఎల్ఏ-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపా ధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజ శేఖర్,మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్,స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్లు తది తర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ సర్ ద్వారా గత కొన్ని రోజులుగా దేశంలో జరుగు తున్న ఎన్నికల ప్రక్రియలో ఏ విధంగా ఓటర్ల తొలగింపు జరుగుతోందో మనం స్పష్టంగా గమనించాలి. పశ్చిమ బెంగా ల్‌లో,బీహార్‌లో ప్రతిపక్షాల ఓటమికి కారణం ఈ సర్ - ఓటర్ల తొలగింపు కార్యక్రమ మే.ఈ విధానం ద్వారానే దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం గెలుపొందింది.కాబట్టి బిఎల్ఏ-2 సభ్యులు సైనికుల్లా బాధ్యత తీసుకొని, లౌకికవాద ఓటర్లను కాపాడు కోవాల్సిన బాధ్యత మనంద రిపై ఉంది.ఈ శిక్షణ ద్వారా ఆ విషయాన్ని గుర్తించాలి అని పిలుపునిచ్చారు. అదేవిధంగా నాయకులు బిఎల్ఏ-2 సభ్యుల బాధ్యత లు, ఓటరు జాబితాల నిర్వ హణ,బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు సమగ్రంగా దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమం లో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు, బిఎల్ఏ -2 సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శిక్షణ పొందారు.